నిజం న్యూస్ ఛానల్లో పని చేయుటకు విలేఖర్లు కావలెను. 9848581888
నిజం News Voice of Truth

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

**రజినీకాంత్ 'కూలీ' విడుదల తేదీ ఖరారు**

సూపర్ స్టార్ రజినీకాంత్, ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనకరాజ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న తాజా చిత్రం కూలీ. భారీ అంచనాలు ఉన్న ఈ మూవీ విడుదల తేదీని తాజాగా మేకర్స్ ఖరారు చేశారు. ఆగస్టు 14న సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ మేరకు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేసింది.

సూర్యాపేట | శనివారం | 5-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 38 | పేజీలు: 4 | వెల: రూ.1/-



### టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలకు

# లైన్ క్లియర్

- జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ అత్యున్నత న్యాయస్థానానికి గ్రూప్ 1 అభ్యర్థులు
- తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసిన వైనం

హైదరాబాద్,ఏప్రిల్4,(నిజం చెపుతాం) తెలంగాణలో గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ సర్కార్ జారీ చేసిన జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీఓ 55 కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ సర్కార్ జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇక ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉండనుంది.

### ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి

# ఉపాధి కార్యక్రమం

**ఉద్యోగాలు వస్తాయనే యువత ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసింది**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 53 వేల మందికి నియామక పత్రాలు అందించామన్న భట్టి విక్రమార్క
- రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి
- ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసింది
- ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం



హైదరాబాద్,ఏప్రిల్4,(నిజం చెపుతాం) ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు జెన్‌కో ఉద్యోగాలను కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాలను భట్టి విక్రమార్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి యువత పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నెరవేరుస్తూ ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు.ప్రాజెక్టులలో భూమిని కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, కానీ భూనిర్వాసితులు వృద్ధులైపోయినా ఉద్యోగాలు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



### చైనా, పాకిస్థాన్ కు దగ్గరవుతున్న

# బంగ్లాదేశ్..

- మోదీతో భేటీ అయిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మొహమ్మద్ యూనస్
- హసీనా దిగిపోయిన తర్వాత బలహీనపడ్డ భారత్-బంగ్లాదేశ్ బంధాలు
- బ్యాంకాక్ లో భేటీ అయిన మోదీ, యూనస్

ఏప్రిల్4,(నిజం చెపుతాం) బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా గద్దె దిగిపోయిన తర్వాత భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారిపోయాయి. చైనా, పాకిస్థాన్ కు అనుకూలంగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మొహమ్మద్ యూనస్ స్టాండ్ తీసుకున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో యూనస్ భేటీ అయ్యారు. బ్యాంకాక్ లో జరుగుతున్న బిమ్ స్టెక్ సమ్మిట్ సందర్భంగా వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీరితో పాటు విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్నారు. బంగ్లాదేశ్ పాలనా బాధ్యతలను యూనస్ తీసుకున్న తర్వాత మోదీ-యూనస్ ల మధ్య సమావేశం జరగడం ఇదే తొలిసారి. చైనాకు బంగ్లాదేశ్ దగ్గరవుతున్న సమయంలో జరిగిన ఈ భేటీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. యూనస్ ఇటీవలి చైనా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు భారత్ కు ఆగ్రహం తెప్పించాయి.

### జీవన ప్రమాణాలు పెంచే విధంగా మన

# విద్యా విధానం ఉండాలి



- ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశం
- క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలన్న సీఎం
- జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచన

హైదరాబాద్,ఏప్రిల్4,(నిజం చెపుతాం) జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఒక పాలసీని రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యా కమిషన్, విద్యాశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలని ఆయన అన్నారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు.భాషతో పాటు, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంచేలా ఈ పాలసీ ఉండాలని అన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకాడబోదని ఆయన స్పష్టం చేశారు.

### ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులపై

# సుప్రీంకోర్టుకు వెళతాం



- నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ప్రభుత్వం వెళుతోందని విమర్శ
- రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్లతో తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని వ్యాఖ్య
- ఏపీ తీరుతో సాగునీరు, తాగునీటికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన


హైదరాబాద్,ఏప్రిల్4,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# నేపాల్‌లో స్వల్ప భూకంపం..

**ఉత్తర భారతంలో ప్రకంపనలు..**

**ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పలుచోట్ల ప్రకంపనలు**

**రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో నేపాల్‌లో భూకంపం**



ఏప్రిల్4,(నిజం చెపుతాం) నేపాల్‌లో స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. గరా?కోట్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో, 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ రోజు సాయంత్రం గం.7.52 నిమిషాలకు ఇది సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది.ఈ భూకంపం ఉత్తర భారతదేశాన్ని కూడా తాకింది. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పలుచోట్ల భూప్రకంపనలు సంభవించాయి.వారం రోజుల క్రితం మయన్మార్‌లో రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తు కారణంగా మయన్మార్‌లో 3,000 మందికి పైగా మృతి చెందగా, 4,500 మందికి పైగా గాయపడ్డారు. మరో 341 మంది కనిపించకుండా పోయారు.

### రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు

# ఉంటే సరిపోతుంది

- అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్న మల్లయ్య బట్టు
- దరఖాస్తు ముద్రణ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో ఇవ్వాలని సూచన
- రేషన్ కార్డు లేకుంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం జమ చేయాలని సూచన

రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు ఉంటే చాలని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ పథకంపై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఈనాడు-ఈటీవీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### వక్ఫ్ సవరణ బిల్లు-2025పై సుప్రీంకోర్టును

# ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్
- ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందన్న ఎంపీలు
- ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పేర్కొన్న ఎంపీలు



వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను సవాల్ చేస్తూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 ఆమోదం పొందిన విషయం విదితమే.ఈ బిల్లును కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ బిల్లు (సవరణ) లోని నిబంధనలు ముస్లిం సమాజం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పిటిషన్‌లో ఆరోపించారు.

# డిండి మండల స్పెషల్ ఆఫీసర్ గా అనంతరెడ్డి



డిండి ,ఏప్రిల్ 4, నిజం చెపుతాం:డిండి మండల ప్రత్యేక అధికారిగా నల్లగొండ జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి నూతనముగా నియామకమై, ఇటీవల బాధ్యతలు చేపట్టారు. మండలంలోని అధికారులతో, మండల పరిషత్ ఆధ్వర్యంలోని అధికారుల సమన్వయంతో డిండి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# వెల్వర్తిలో సన్న బియ్యం పంపిణీ



వలిగొండ ఏప్రిల్ 4 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని వెల్వర్తి గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ వీసం నరేందర్, డీలర్ కడవేరు నరసింహ లు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు పిట్టల గణేష్, మాజీ ఎంపిటిసి ఎడవెల్లి సత్తమ్మ యాదగిరి, మాజీ సర్పంచ్ బత్తెపు అంజయ్య, కలుకూరు చంద్రయ్య, బూడిద బిక్షం, ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద ఈదయ్య, పరకాల ముత్యాలు, బైరు సైదులు, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, బూడిద పాపయ్య, కడవేరు యాదగిరి, మల్లం నరేష్, కలుకూరి శంకరయ్య, మల్లం ఉపేందర్, బొజ్జ కిష్టయ్య, మారబోయిన అంజయ్య, బూడిద జహంగీర్, కిషన్, లక్ష్మయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం



ఆలేరు ఏప్రిల్ 4 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధి లోని మందనపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని దేశానికే ఆదర్శంగా మొట్ట మొదటి సారిగా దేశంలోనే బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు అందుబాటులో తేవాలనే మంచి సదుద్దేశం తో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది.ఇందులో భాగంగానే శుక్రవారం నాడు మందనపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలన్న చొరవ తో గ్రామ ప్రజలకు రేషన్ షాపు ద్వారా ప్రజలకు సన్న బియ్యం ప్రారంభంచడం జరిగింది.అనంతరం ఇంత మంచి పథకం పేద ప్రజలకు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి కృతజ్ఞత గా సి.ఎం రేవత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మందనపల్లి గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అఖిల పక్ష నాయకులు,పంచాయితీ సెక్రటరీ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్టు చేసిన జిల్లాపోలీసులు

**- ఎస్పి శరత్ చంద్ర పవార్ ప్రెస్ మీట్**



ఏప్రిల్ 4 నకిరేకల్ ( నిజం చెపుతాం) నగరికల్ పట్టణంలోని %ూ% పరిధిలో శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ పత్రిక ప్రకటన నిర్వహించారు ఈ మధ్యకాలంలో నగరికల్ పట్టణ పరిసర ప్రాంతంలో మోటార్ సైకిల్ వరుస దొంగతనాలు జరుగుతున్నందున నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి నిన్న గురువారం సీఐ రాజశేఖర్ ఎస్సై బి లచ్చిరెడ్డి పిసిస్ వై వెంకటేశ్వర్లు ఎం శ్రీనువి సురేష్ డి శ్రీకాంత్ లు 100 దయల్ సిబ్బంది తో నకిరేకల్ టౌన్ లోని ఇందిరా గాంధీ బొమ్మ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఫ్యాషన్ ప్రో బైక్ టిఎస్ 05 ఏపీ 6553 బైకు మీద ఏవన్ పాలడుగు అశోక్ మరియు ఇంకొక నెంబర్ ప్లేట్ లేని స్ప్లెండర్ ప్లస్ బైక్ మీద ఇద్దరు వ్యక్తులు ఎటు ఎత్రి లు తిప్పర్తి రోడ్డు వైపు నుండి వస్తుండగా ఆపి డాక్యుమెంట్లను లైసెన్స్ లను చూపమని అడగగా వారు కంగారు పడుతుండగా వారిని అనుమానాస్పదంగా అరెస్టు చేయడం జరిగింది వీరి వద్ద నుండి 24 మోటార్ సైకిల్ లను వాటి మొత్తం విలువ 18,20,000 మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు ఈ ముఠాలో %ూ%1పాలడుగు అశోక్ %ం/శీ% సోమయ్య వయసు 30 సంవత్సరాలు నకిరేకల్ తాటికల్ రోడ్డు %ూ%2 ఏర్పుల పరశురాములు %ం/శీ% సామెల్ వయసు 32 సంవత్సరాలు అక్కినపల్లి గ్రామం నార్కెట్పల్లి మండలం %ూ%3 బోడ సాయిరాం %ం/శీ% ఎల్లయ్య వయసు 31 సంవత్సరాలు లారీ డ్రైవర్ నార్కెట్పల్లి ఈ ముఠాని చేదించిన డిపార్ట్మెంట్ వ్యక్తులకు రివార్డ్స్ ఇవ్వడం జరిగింది

# హెచ్.సి.యు భూములను అమ్మితే సహించేది లేదు

**- చరిత్ర హీనుడిగా రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మిగిలిపోతారు.**
**- మూసీ ప్రక్షాళన,హైడ్రా,లగచర్ల పేర్లతో కాలయాపన.**
**- బీ ఆర్ఎస్ ను టార్గెట్ చేయడమే తప్ప పాలనపై సోయి లేదు.**
**మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత**



ఆలేరు ఏప్రిల్ 4 (నిజం చెపుతాం)గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే సహించేదనీ మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హెచ్చరించారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం రోజున తాను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 16 నెలల కాంగ్రెస్ పాలనలో ఏ రంగం తీసుకున్న రైతులు,ఉద్యోగులు,విద్యార్థులు కుదేలవుతుండటం బాధాకరమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మూర త్వపు ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు అసహనంతో ఉన్నారని ఆమె మండిపడ్డారు.ప్రజల పట్ల నిర్లక్ష్యం చూపిస్తే,నిరసనలు తెలిపితే ప్రజలను నిర్బంధించడం,కేసులు పెట్టడం,భయభ్రాంతులకు గురి చేయడం రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటుగా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం,నిరసనలు నిర్బంధాలతో కొనసాగించడం విడ్డూరంగా ఉందన్నారు.గత పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమన రీతిగా వ్యవహరించి రాష్ట్ర పరిపాలనను భ్రష్టు పట్టించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములలో రాత్రికి రాత్రే బుల్డోజర్లను దింపి,పచ్చని చెట్లను కూల్చడమే కాకుండా,అందులో ఉన్న వన్యప్రాణులను కూడా అడవి నుండి తరిమివేయడం అప్రాజస్వామిక మని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం పచ్చగా ఉండాలనే సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ హరితహారం పథకాన్ని ప్రవేశపెట్టి వేలకోట్ల రూపాయలు వెచ్చించి తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చగా చేస్తే,ఆనాడు ప్రపంచ స్థాయి,పార్లమెంట్ సభ ముఖముగా తెలంగాణ రాష్ట్రాన్ని అభినందించారని ఆమె గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ఏది ముట్టుకున్న బూడిద,నష్టం కల్పించడం తప్ప తెలంగాణ ప్రజలకు చేసింది ఏం లేదని పేర్కొన్నారు.కొంతకాలం మూసి ప్రక్షాళన,హైడ్రా,లగచర్ల పేర్లతో కాలయాపన చేస్తూ ప్రజలకు పాలన అందించడంలో పూర్తిగా విఫలమైందనే వైఖరి స్పష్టం చేశారు.హెచ్ సి యు భూముల్లో పనులు ఆపాలని సుప్రీంకోర్టు స్టే విధిస్తే,విద్యార్థులు సంబరాలు చేసుకుంటుంటే అందులో గుంట నక్కలు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన పరిపాలనకు పరాకాష్టగా నిలుస్తుందన్నారు.దేశంలో అద్వాన పాలన కొనసాగుతున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలన అని చెప్పారు.చరిత్ర హీనుడిగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మిగిలిపోతారని స్పష్టం చేశారు.హెచ్ సి యు భూముల జోలికి వచ్చిన,భూములను అమ్మిన ఊరుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆమె స్పష్టం చేశారు.వివిధ సంఘాల ఆలోచనలను,మేధావుల ఆలోచనలను పరిగణలోకి తీసుకోకుండా మూర త్వంగా పాలనను కొనసాగించడం రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు.బీఆర్ఎస్ ను టార్గెట్ చేయడమే తప్ప రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తామని సోయిలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉండటం,ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టకరమని పేర్కొన్నారు.కెసిఆర్,కేటీఆర్ లా పైన అసత్యపరచారాలు చేస్తూ ఫోన్ ట్యాపింగ్ కానీ,ఈ రేస్ కార్లు,కాళేశ్వరం తదితర వాటిపైన ఈడీ విచారణ వరకు తీసుకెళ్లగలిగిన,సత్య నిరూపణ చేయలేక,అసత్య ప్రచారంగానే మిగిలిపోయిందని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్,మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్,బీ ఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్,ఆడెపు బాలస్వామి,బేతి రాములు,బింగి రవి,మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి,పాశికంటి శ్రీనివాస్,రచ్చ రామ్ నరసయ్య,చిమ్మి శివమల్లు,బాసాని ప్రశాంత్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రకు బయలుదేరిన ఉద్యమకారులు




వలిగొండ ఏప్రిల్ 4 (నిజం చెపుతాం)ఈనెల 21న సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ చేపట్టిన చైతన్య యాత్ర శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకి చేరింది. ఈ చైతన్య యాత్రకు తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు తరలివెల్లి చీమ శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. బీబీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాదాద్రి భువనగిరి జిల్లా యాత్ర చేపట్టి అనంతరం భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాల కృష్ణారెడ్డిది క్రియాశీలక పాత్రని ఆయన ఆశయాలు సాధించాలంటే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకత్వంతోనే సాధ్యమని అందుకు తెలంగాణలోని నలుమూలల ఉన్నటువంటి ఉద్యమకారులు ఏప్రిల్ 21న జరిగే ప్లీనరీని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా ఉద్యమకారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె చాంద్ పాషా, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, తొలి మలి ఉద్యమకారుడు బట్టు రామచంద్రయ్య, ఉద్యమకాలపురం జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్లమ్మ, వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, మన పేట మండల అధ్యక్షుడు నోముల శంకర్, జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి మల్ల వెంకటేశం గౌడ్ ,జిల్లా కార్యదర్శి స్వామి, కన్నెకంటి శ్రీనివాస్ చారి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షురాలు ఐటి పాముల పుష్ప, ఉపాధ్యక్షుడు ఎక్కలదేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, కొండూరు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**- ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి - నూనె వెంకటేశ్వర్లు.**




డిండి ఏప్రిల్04, నిజం చెపుతాం :డిండి మండల కేంద్రములో నేడు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఇట్టి ధర్నాను ఉద్దేశించి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఎన్నికల హామీలను అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని, గ్రీన్ చానలు ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిండి మండలంలోని గ్రామపంచాయతీలలో వేతనాలు 3 నెలల నుండి, 10నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని ,కార్మికులు జీతాలు నెలలా తరబడి రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు , కార్మికుల పై కక్షసాధింపులు మానుకోవాలని , నేరుగా బ్యాంకు ఖాతాలో వాళ్ల జీతాలు ప్రతినెల జమ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పి.ఎఫ్, ఈ ఎస్. ఐ ప్రమాద బీమా అమలు చేయాలని ,అర్హత కలిగిన కార్మికులను పర్మనెంట్ చేసి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రము మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సీనియర్ అసిస్టెంట్ శివానందం కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుషీపాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ,రామవత్ జవహర్ లాల్ ,లాబాను, దావీదు , బుచ్చయ్య, లక్ష్మయ్య,పర్వతాలు ,లింగమ్మ, శాంతినాయక్ అంజయ్య , వెంకటయ్య, పరమేష్, భారతి, సుజాత, వాల్య, వెంకటమ్మ, సుక్య, అంజయ్య, బిక్షమయ్య, తదిరులు పాల్గొన్నారు.

# మహిళా మృతికి కారణమైన దివిస్ కంపెనీ పైన చర్యలు తీసుకోవాలి

**- టిఎస్సివి రాష్ట్ర అధ్యక్షులు,న్యాయవాది నర్రి స్వామి కురుమ**



చౌటుప్పల్,ఏప్రిల్ 4 (నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి చౌటుప్పల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వివిధ కంపెనీలో పని చేయుచున్న వర్కర్స్ యూనియన్ నాయకులు కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారు ఇచ్చినటువంటి సమాచారాన్ని గురించి చర్చించి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల సమావేశంలో హైకోర్టు న్యాయవాది నర్సి స్వామి కురుమ మాట్లాడుతూ చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లోని దివిస్ కంపెనీలో పనిచేయుచున్న మహిళా వర్కర్ ఎంప్లాయ్ మానసిక ఒత్తిడికి లోనై దివిస్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న విషవాయులను పీల్చుకొని మృతి చెందడం అనేది చాలా బాధాకరం అన్నారు.ఆ ఉద్యోగి తరఫున న్యాయపరమైనటువంటి పోరాటం చేయడానికి హైకోర్టు న్యాయవాదిగా ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. రసాయనాలతో కాలుష్యం చెందినటువంటి నీరు వలన చాలామంది చనిపోవడం జరుగుతుందనీ,కాబట్టి వారందరు తరుపున హైకోర్టు న్యాయవాదిగా న్యాయపరమైనటువంటి పోరాటానికి సిద్ధమని సామాజిక ఉద్యమాలకు సామాజిక చైతన్య వేదిక కార్యకర్తలంతా ముందు ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు శ్రీరామ్,నక్క రాజు,ముశం చంద్రశేఖర్, అంతేకాకుండా దినేష్ కంపెనీ చుట్టుపక్కల వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రజలు అచ్చని కృష్ణయ్య,కడం పరమేష్,బలం బాలకృష్ణ,అచ్చిని మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంట పొలాలు మామిడి తోటలను సందర్శించిన ప్రభుత్వ విప్...



తుర్కపల్లి, ఏప్రిల్ 04(నిజం చెపుతాం) :అకాల వర్షానికి తుర్కపల్లి మండలంలో అతలకుతులం అయిన వ్యవసాయ పంటలను,మామిడి తోటలను శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సందర్శించారు.ఈ అకాల వర్షం వల్ల వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి,వడ్లు,మామిడితోటలో మామిడి కాయలు నెలరాలయి, దీంతో ఆ రైతులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఓదార్చారు. వారి పంట పొలాలను మామిడి తోటలో కలయ తిరుగుతూ సందర్శించి ప్రభుత్వం వైపున ,తాను అండగా ఉంటామని ధీమా అందిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలెక్టర్ హనుమంతరావుకి చరవాణి ద్వారా రైతుల ఆవేదన ను తెలిపారు.నష్టపోయిన వివరాలు సేకరించి, నష్టపరిహారం అందిచాలని తెలిపారు. గురువారం కురిసిన వర్షాలకు తుర్కపల్లి మండలంలో భారీగా నష్టము వాటిల్లిందని తెలిపారు.దయ్యం బండ ,తుర్కపల్లి, మంచి రోని మామిళ్ల గ్రామాల్లో,పంట పొలాలు,మామిడి తోటల్లో తీవ్ర నష్టం జరగటం బాధాకరమన్నారు.కలెక్టర్ కి,మరియు సంబంధించిన అధికారుల కి నష్ట పోయిన పంటను అంచనా వేసి అధికారులు ప్రభుత్వానికి రిపోర్టు అందిచాలని తెలిపారు.ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓఎక్స్ వై ఈవి షోరూం ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పల్లె. రవికుమార్ గౌడ్



చౌటుప్పల్,ఏప్రిల్ 4 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడిపల్లి రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన ఎలక్ట్రిక్ బైక్ షోరూం తెలంగాణ రాష్ట్ర కళ్ళు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమనికి వచ్చిన అతిధులకు కంపనీ డైరెక్టర్స్ బోయ రాకేష్ మరియు ఎస్.కె ఖాదర్ లు వారికే ఘనస్వాగతం పలికారుఈ కార్యక్రమన్ని ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విపరీత వాతావరణ కాలుష్యంలో భాగంగా ప్రజలు కాలుష్య నివారణనే ద్యేయంగా ఇలాంటి ఎలక్ట్రిక్ వాహనాల పై దృష్టి పెంచి కాలుష్యం నివారణకు దొహద పడాలన్నారు.రాబోయే కాలంలో వాతావరణం బాగుండాలంటే విద్యుత్ వాహనాలను కొనుగోలు చేయాలనీ,ఈ వాహనాల ఉపయోగంలో ప్రతి ఒక్కరికి డబ్బులు ఆదా చేయడంతో పాటు పర్యావరణన్ని కాపాడే వారావుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,విరమళ్ళ వెంకటేష్ గౌడ్,బడేటి సత్యనారాయణ, ఉష్కగుల నాగరాజు,పంతంగి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చలమంద రాజు, తుర్పింటి రవి,కడగంచి రాజేష్,ఎండీ యూసఫ్,బోయ లింగస్వామిఆరుట్ల లింగస్వామి,బైరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలను పెంపొందిస్తున్న దివ్యజ్ఞాన సమాజం




మచిలీపట్నం, ఏప్రిల్ 4,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో సమాజంలో మానవత్వం,నైతిక విలువలను పెంపొందించేందుకు దివ్యజ్ఞాన సమాజం కృషి చేస్తున్నట్లు పలువురు వక్తలు పేర్కొన్నారు.స్థానిక దివ్యజ్ఞాన సమాజం లో జరిగిన కార్యక్రమంలో సమాజం సభ్యులు మాట్లాడుతూ వారణాశి పుణ్యక్షేత్రంలో దివ్యజ్ఞాన సమాజం ప్రధాన కేంద్రంగా పనిచేస్తోందని,దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సమాజం సంస్థలు ప్రజల్లో నైతిక విలువలు పెంచేందుకు విరివిగా కృషిచేస్తున్నాయని తెలిపారు.ప్రధానంగా విద్యార్థి దశ నుండే వారిలో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు సహకరిస్తున్నామని అన్నారు. దివ్యజ్ఞాన సమాజం బోధనలు నేటి తరానికి ఎంతో అవసరమని తెలిపారు.మచిలీపట్నంలో సమాజాన్ని ఏర్పాటు చేసి 139 సంవత్స రాలు అయ్యిందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సమాజం చేసిన కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ,సభ్యులు శేషాచార్యులు,కారుమూరీ రాజేంద్ర ప్రసాద్,ఎస్. వెంకటేశ్వర రావు,ఎం.రామాంజనేయులు,వి.శ్రీనివాసరావు,కొత్తగుండు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల వారికి ఉద్యోగం ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల ధర్నా...




**- ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి**
**- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్**

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నిజం బ్యూరో ( రామరాజు)ఏప్రిల్ 04:-60సంవత్సరాలు నిండిన ఆప్కాస్ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను విధులలోకి రావద్దని తీసుకొచ్చిన జీవో నెంబర్ 15 రద్దు చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూగత 50 సంవత్సరాలుగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎవరైనా మరణించిన రిటైర్ అయిన వారి కుటుంబీకులకే ఉద్యోగాలు సాంప్రదాయ పద్ధతిలో ఇచ్చేవారని నేడు కూటమి ప్రభుత్వం దీనిపై క్లారిటీ ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. రాజమండ్రి మున్సిపాలిటీ లో 20 మంది కార్మికుల పైగా రేపటి నుంచి వీధిలోకి రావద్దని అకస్మాత్తుగా చెప్పడం దారుణం అన్నారు. ఏసీ ల్లో కూర్చునే వారికి 62 సంవత్సరాలు పెంచి రోడ్డుమీద కష్టపడి నానా చాకిరి చేస్తూ బతుకు ఈడుస్తున్న మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను మాత్రం 60 సంవత్సరాలకే కుదించడం అన్యాయం అన్నారు. మున్సిపల్ కార్మికులకు కూడా 62 సంవత్సరాలు సర్వీస్ పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధముగా మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని. వారి జీవితాల్లో వెలుగు నింపాలని మధు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు కూడా గ్రాడ్యుటి ఇవ్వాలని. ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి రమణ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దుర్గమ్మ ఉపాధ్యక్షులు బంగారు గిరి అల్లం బాలు గూడుపు వెంకటగిరి బాబు పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా బందరు బీచ్





**- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం,ఏప్రిల్4,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం మంగినపూడి బీచ్ ను ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు.రాష్ట్ర పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తో కలిసి మంత్రి కొల్లురవీంద్ర మంగినపూడి బీచ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంగినపూడి బీచ్ అభివృద్ధికి సమగ్ర ప్రణాలికను సిద్ధం చేస్తున్నామని అన్నారు.మన రాష్ట్రంలో ఎన్నో సుందరమైన ప్రదేశాలు వున్నాయని,వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం ఒక ప్రణాలికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ ను రాబోయే కాలంలో గొప్ప పర్యాటక కేంద్రంగా మార్చబోతున్నట్లు వివరించారు.అందుకు 150 కోట్లు వరకు ఖర్చు అవుతుందని తెలిపారు.అమరావతి,హైదారాబాద్,విజయవాడ,భీమవరం వంటి పట్టణాలకు చాలా దగ్గరలో ఉందని,పర్యాటకులు రావటానికి ఆస్కారం ఉందని అన్నారు.అందుకనే ఇక్కడ రేసాల్ట్స్,జలక్రీడలు,హెూటల్స్,పార్కు వంటి పర్యాటక నిర్మాణాలు చేపడతామని చెప్పారు.గతంలో బీచ్ ఉత్సవాలు ఘనంగా జరిపించామని గుర్తుచేశారు.అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మే నెల లో బీచ్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు.అలాగే క్రీదాభివృద్ధికి ఇక్కడ జాతీయ బీచ్ క్రీడలు నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ,తదితర అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రారంభించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం





కాకినాడ, ఏప్రిల్ 4 (నిజం ప్రతినిధి):గొల్లప్రోలు నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కె నాగబాబు.పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని కోకిలవాణి హాస్పిటల్ రోడ్ లో సీఎస్ఆర్ నిధులు రూ.88.98 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం గౌరవ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు.. శాసనమండలి ప్రభుత్వం విప్ శ్రీ హరిప్రసాద్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జీ.బిందు మాధవ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ సౌకర్యాలను వార్డులను ఎమ్మెల్సీ నాగబాబు పరిశీలించారు. వైద్యాధికారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఠాపురం ప్రాంతం అభివృద్ధి అథారిటీ (పాడా) ప్రాజెక్ట్ అధికారి చైత్రవర్షిణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జె. నరసింహ నాయక్, పిఠాపురం నియోజకవర్గం ఇతర ప్రజాప్రతినిధులు, గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మురికివాడల్లో స్మార్ట్ గా చేరుతున్న మహాచెత్త.. కానరాని పారిశుద్ధ్య వ్యవస్థ

**- పౌరసంక్షేమ సంఘం**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) ఏప్రియల్ 4 :-గత పది నెలలుగా కాకినాడ మురికి వాడల్లో మహా చెత్తలు పేరుకుపోతున్నాయి. అవుట్ లెట్ మేజర్ డ్రైన్స్ నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. పారిశుద్ధ్య వ్యవస్థ ఎక్కడా కనిపించడం లేదు. పౌర సంక్షేమ సంఘం ఈ అంశంపై నగరంలోని మురికి వాడలను సందర్శిం చింది. అక్కడి ప్రజల ఇబ్బందులు తెలుసు కుంది. మేజర్ కాలువల్లో వ్యర్థాలతో ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు మున్నగు వాటితో పేరుకు పోయి పురుగు లు ఇండ్లల్లోకి వస్తున్న విషయాన్ని తెలుసు కున్నారు. నగరంలోని సంజయ్ నగర్ దుమ్ములపేట బ్యాంక్ పేట అవుట్ లెట్ డ్రెయిన్లు రామకృష్ణారావు పేట మెయిన్ రోడ్ డ్రైన్ మెజిస్టిక్ కవర్ డ్రైన్ వీధి చీడీలపోర ప్రభుత్వాసుపత్రి వార్ఫ్ రోడ్ ఆర్ అండ్ బి క్రాస్ కల్వర్టులు పెద్ద మార్కెట్ కొత్త పేట మసీదు నరసింహం రోడ్ మహాలక్ష్మి నగర్ అన్నమ్మట్యాంక్ పార్కు అచ్యుతాపురం రైల్వే గేట్ రేచర్ల పేట రైల్వే డ్రైన్ కాలువల్లో విపరీతంగా పూడికలు పేరుకుపోయినప్పటికీ మూడు నెలలుగా వీటి జోలికి వెళ్ళడం లేదన్నారు. వేసవి ఎండల్లో కురిసే వర్షాలకు మురికి వాడలు ముంపుకు గరవుతాయన్నారు. ప్రజారోగ్య విభాగం సమీక్ష లేకుండా జరుగుతున్న నిర్వహణ తీరు లోపభూయిష్టక రంగా వుందన్నారు. మురికివాడల్లో ప్రజారోగ్యం బాగుండాలంటే తక్షణమే మేజర్ డ్రైన్స్ అవుట్ లెట్ మార్గాలు రోజు వారీ క్లీనింగ్ చేసి చెత్తలు వ్యర్థాలు తొలగించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. నగరంలోని వంద మురికివాడల్లోను రోజువారీగా చెత్తలు తీసుకువెళ్లడం.. కాలువల క్లీనింగ్ జరగడం లేదన్నారు. ఫోటో: వ్యర్థాలతో నిండిపోయిన దుమ్ముల పేట సంజయ్ నగర్ అవుట్ లెట్ మేజర్ డ్రైన్ కాలువలు..

# బిక్కవోలు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలుకి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు పనులు పూర్తయిన సిసి రోడ్లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.బిక్కవోలు మండలం బిక్కవోలులో 38.85 లక్షల రూపాయలతో 4 సీసీ రోడ్లును ప్రారంభోత్సవం చేశారు. బిక్కవోలులో 35 లక్షల రూపాయలతో 5 సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆర్ ఎస్ పేటలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఇల్లపల్లిపాకలలో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రంగాపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన 3 లక్షల 20 వేల రూపాయలతో 21 సీసీ కెమెరాలను ప్రారంభించారు.రంగాపురంలో 21 లక్షల రూపాయలతో 2 సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రంగాపురంలో 38.82 లక్షల రూపాయలతో 10 సీసీ రోడ్లును ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండల నాయకులు, బిక్కవోలు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయానికి స్పందించి ప్రాణము నిలిపిన అనపర్తి పోలీస్ ఆదుకున్న 100 కాల్



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఏప్రియల్4 నిజం చెప్తా న్యూస్ అనారోగ్య సమస్యలను తట్టు కో లేక అనపర్తి గ్రామానికి చెందిన సత్తి రామారెడ్డి అనే వృద్ధుడు అనపర్తి ధరణికోట శివాలయం వద్ద ఎర్ర కాలువ రేవులో దిగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వృద్ధుడు మునుగుతూ తేలుతూ కాలువలో కొట్టుకుపోతుండగా కెనాల్ రోడ్డుపై వెళ్తున్న కొందరు స్పందించి 100 కాల్ చేశారు. కాల్ సెంటర్ వారు వెనువెంటనే స్పందించి అనపర్తి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్రీను నాయక్ 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెనువెంటనే కాలువ వెంబడి వృద్ధుడు కొట్టుకుపోతున్న ప్రాంతానికి చేరుకొని అతడిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు నిలిపారు అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వృద్ధుడికి ప్రథమ చికిత్స అందించి అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించడంతో వృద్ధుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. 100 కాల్ అందుకోగానే స్పందించిన సిబ్బందిని వెనువెంటనే స్పందించిన ఎస్సై శ్రీను నాయక్ రైటర్ శంకర్ లను పలువురు అభినందించారు.

# సమాజాన్ని ముందుకు నడిపించే బాధ్యత జర్నలిస్టులదే

**- అవార్డులు, పురస్కారాలు బాధ్యతను పెంచుతాయి**
**- ఉగాది సేవా పురస్కారం అందుకున్న జర్నలిస్టులకు అభినందనలు**
**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ**
**- మేడూరి ఆంజనేయులు మిత్ర మండల ఆధ్వర్యంలో చిరు సత్కారం**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 04చిలకలూరిపేట:అవార్డులు, పురస్కారాలు బాధ్యతను పెంచుతాయని, రానున్న రోజుల్లో జర్నలిస్టు మిత్రులు తమ సేవలు విస్తృతం చేయాలని కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ అన్నారు. ఇటీవల ఉగాది సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎంపీ లావు కృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్‌కుమార్, కార్యదర్శి షేక్ దరియావలిను మేడూరి ఆంజనేయులు మిత్రమండలి సభ్యులు, సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా హాజరైన రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ మిత్రులు కళ్లేదుట జరిగే అన్యాయాన్ని , అక్రమాలను ప్రశ్నిస్తూనే ప్రజలకు , ప్రభుత్వానికి వారధిగా నిలిచారని కొనియాడారు. ప్రకృతి విపత్తుల్లో , విపత్కర పరిస్థితుల్లో ముందుగా చేరుకొనేది జర్నలిస్టులేనని, బాధితులకు చేయుత అందించటం, అసరాగా నిలవడం కూడా జర్నలిస్టుల బాధ్యత అని ప్రెస్‌క్లబ్ సభ్యులు రుజువు చేశారని అభినందించారు. అపన్నలను ఆదుకోవడం, అన్నార్తులను ఆదరించటం సామాజిక బాధ్యత అని రాధాకృష్ణ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం బాగుంటే ప్రభుత్వ పాలను ఉత్తమంగా ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రయత్నించాలని సూచించారు. మేడూరి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించే బాధ్యత జర్నలిస్టులదేనని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా అడపా అశోక్‌కుమార్, షేక్ దరియావలి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ మిత్రుల సహకారంతోనే తాము సేవా కార్యక్రమాలు చేయగలిమని వెల్లడించారు. పెద్దలు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు యేచూరి శివలు తమకు మార్గదర్శకులని వెల్లడించారు. కార్యక్రమంలో మురుకుంట్ల శ్రీధర్ కుమార్,





మద్దుల ప్రసాదు, చల్ల జగదీష్ రెడ్డి, చంద్ర భాస్కరరావు, నన్నపునేని సత్యనారాయణ, సయ్యద్ అలీ,సాదినేని సుధీర్, నాదెండ్ల సుందర్ బాబు, రావిపాటి రాజా, కొచ్చర్ల చందు, పెనుముల మనోహర్, కొండెపాటి రమేష్, కొనికి సాంబశివరావు, నరసింహుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ వ్యవస్థను తొలగించాలి

**- తెలంగాణ శ్రీనివాస్ నాయక్.మహబూబాబాద్ జిల్లా**



ప్రతినిధి. ఏప్రిల్ 4,( నిజం న్యూస్ ). యావత్ భారతదేశంలో ఉన్న ప్రజలను ఆర్థికంగా, ఇబ్బందులకు గురిచేస్తూ కుంగదీస్తున్న సిబిల్ వ్యవస్థను వెంటనే తొలగించాలని సామాజిక జాతీయ భావం గల నికార్సైన ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో అన్ని బ్యాంకులు కూడా సిబిల్ స్కోర్ లేదు. అంటూ లోన్లు ఇవ్వకపోవడం, సిబిల్ మూలంగా ఉద్యోగస్తులకు, చిరు వ్యాపారస్తులకు, వ్యవసాయ రైతులకు ముడి పెట్టడంతో ప్రజల కష్టాలు అగమ్య గోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. సిబిల్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని విదేశీ ప్రైవేటు సిబిల్ స్కోరింగ్ సంస్థ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని కస్టమర్ల డాటా ను అమ్ముతూ మాఫియా ముఠా లాగా తయారయ్యారని సిబిల్ వ్యవస్థ రాజ్యాంగంలో కూడా లేదు అని తక్షణమే సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలని కోరుతూ, అవసరమైతే నేను ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

# అగ్నిప్రమాద బాధిత మత్స్యకార కుటుంబాన్ని.. 9నెలల గర్భిణిని ప్రభుత్వ సహాయక చర్యలతో ఆదుకోవాలి...

**- పౌరసంక్షేమసంఘం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రియల్ 4 :అయిదు రోజుల క్రిందట అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని తలదాచుకునే వెసులుబాటు లేక కట్టు బట్టలు మినహా ఇతర వస్త్రాలు దుప్పట్లు బియ్యం నిత్యావసరా లు డబ్బు బంగారం టివి మంచం వంట పాత్రలు సమస్థం కాలి బూడిదైనందున కాకినాడ దుమ్ములపేట లోని తారకరామ నగర్ రెండవ వీధి 16/18/104 డోర్ నంబర్ నివాసి పల్లేటి బండియ్య పల్లేటి బూసి కుటుంబాలను 8నెలల గర్భిణీగా వున్న సుభద్ర ను ప్రభుత్వ యంత్రాంగం ఆదుకోవాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. అగ్నిమాపక శాఖ రిపోర్టు సచివాలయం నమోదు మినహా బియ్యం ఆహారం నిత్యావసరాలు బట్టలు దుప్పట్లు మంచినీరు వంటి అత్యవసర సహాయ చర్యలు జరగలేదన్నారు. ఇంటి నిర్మాణం కోసం జాగ్రత్త చేసుకున్న రూ 75వేల కరెన్సీ నోట్లు దాచి పెట్టుకున్న తాళిబొట్టు బంగారం మంచం వంట పత్రాలు టివి మున్నగు వన్నీ సమస్థం కాలి బూడిదైపోయి కట్టుబట్టలతో మిగిలిన వారి ఆర్థిక మానసిక స్థితి ఆందోళనకరంగా వుందన్నారు. బండియ్య ఆరోగ్యం కోల్పోవడం బూసి వేటకు వెళ్ళే అవకాశం లేకపోవడం ఆ ఇంటిలో అయిదుగురు తగిన ఆహారం కూడ లేక అవస్థపడుతున్నార న్నారు. వారి కుమార్తె ప్రసూతి కాన్పు కోసం వచ్చి వుండడం వలన ప్రమాదంలో పూరిల్లు కాలిపోవడం వలన రోడ్డు మీద వుండాల్సిన అవస్థ వర్ణనాతీతంగా వుందన్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు హెల్త్ కార్డు మంటల్లో కాలిపోయాయన్నారు. ప్రసూతి కోసం తెచ్చుకున్న గర్భిణీ రేషన్ కార్డు మంటల్లో కాలిపోవడం వలన ప్రభుత్వ యంత్రాంగం ఆదుకోక పోవడం వలన అగచాట్లు చెందుతున్న దుస్థితి వుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ డీ ఓ తహసీల్దార్ తగు చర్యలు తీసుకుని గృహనిర్మాణం ప్రతిపాదనలతో బాటుగా అత్యవసరంగా ఆహారం బియ్యం నిత్యావసరాలు వస్త్రాలు దుప్పట్లు వంటపాత్రలు త్రాగునీరు తలదాచుకునే వసతి ఇవ్వాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు కోరారు. వారి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు హెల్త్ కార్డులు పునరుద్దరణ చేయించి ఆ ఇంటి గర్భిణి ప్రసవానికి తగిన వైద్య సేవలకు సచివాలయం ద్వారా ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని దాతలు స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో స్పందించి కట్టుబట్టలతో ఎటువంటి ఆదాయం లేకుండా రోడ్డు మీద వేసవి ఎండల్లో నిట్టూరుస్తున్న బండియ్య బూసి దంపతుల కుటుంబాలను గర్భిణీసుభద్రలను ఆదుకోవాలని కోరారు. మద్యం గంజాయి గుట్కా వంటి ఎటువంటి అలవాట్లు లేని బూసి దైన్య పరిస్థితి గమనించి భార్యా బిడ్డ కోసం సహాయం చేయాలన్నారు. కుటుంబాన్ని వీరు కాకినాడ దుమ్ముల పేట తారక రామ నగర్ రెండవ వీధి లో 16/18/104 నంబర్ కాలిపోయిన పూరిల్లు వద్ద వున్నారని తెలిపారు. మరిన్ని







వివరాల కోసం ఇక్కడి ప్రాంతంలో వారికి అండగా వున్న జనసేన ప్రతినిధి మోసా ఏసుబాబును 99089 10452 సంప్రదిస్తే వారి వద్దకు తీసుకు వెళతారని రమణరాజు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో సీమంతం కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం న్యూస్), ఏప్రిల్ 4: భూపాలపల్లి పట్టణంలోని లచ్చిరామ్ తండా(హైటెక్ కాలనీ) అంగనవాడీ కేంద్రంలో సీమంతం నిర్వహించారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ లో భాగంగా అంగన్వాడీ సెంటర్ నిర్వాహకురాలు విజయలక్ష్మి, గర్భిణీ అయిన తాటికొండ రమ్యకి ఓడి నింపి బహుమతులు అందజేసి సీమంతం కార్యక్రమం జరిపారు. ముందుగా పరిశుభ్రత పై హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించి, పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ సరోజ, ఆశ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ, ఏప్రిల్ 4 (నిజం ప్రతినిధి):జిల్లాలో వెనకబడిన తరగతుల వర్గాలకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. జిల్లా వెనుకబడిన తరగతులు సేవా సంస్థ ద్వారా బీసీ, ఈడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ల కింద రుణాలు మంజూరుపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బీసీ కార్పొరేషన్, జిల్లా పరిషత్, బ్యాంకు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. వెనకబడిన తరగతుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా స్వయం ఉపాధి పథకాల మంజూరుకు బ్యాంకర్లు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు సంబంధించి గత మార్చి నెల 10నుంచి 25వ తేదీ వరకు లబ్ధిదారుల ఆన్ లైన్ లో దరఖాస్తు స్వీకరించగా సుమారుగా 57 వేలు దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వయం ఉ పాధి యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు, ఎంఎస్ఎంఈ





గ్రూపులకు, మేదర, కుమ్మరి, శాలివాహన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా రుణాలు మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నాదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపాలిటీల కమిషనర్ల లాగిన్ ల నుంచి బ్యాంకర్లకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, రుణాలు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అందిన దరఖాస్తుల్లో 25 శాతం దరఖాస్తులకు ఈ నెల 11న రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో డీఆర్వో జె.వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీసీసీబీ సీఈవో ఆర్వీ. నరసింహారావుబీ ఎల్డీఎం సీహెచ్ఎస్వీ. ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోరిక భగ్య మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించిన 108 సిబ్బంది



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 4(నిజం న్యూస్)నల్లబెల్లి మండలం బజ్జు తండా కు చెందిన పోరిక దస్రు తండ్రి పోరిక భగ్య నాయక్ గత కొంతకాలంగ అనారోగ్యాని తో బాధపడుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. దస్రు అత్యవసర వాహనం లో టెక్నీషియన్ గ పని చేస్తున్నారు కావున అతని తండ్రి భగ్య భౌతిక కాయనికి 108 సిబ్బంది అధిక సంఖ్య లో వచ్చి పూల మాల వేసి శ్రద్ధాంజలి గటించారు.ఈ కార్యక్రమం లో పైలట్ యెల్లబోయిన వెంకటేశ్వర్లు, సంపత్,గోవర్ధన్, గణేష్, సందీప్ ఈ ఎం టి లు రాంబాబు, రవి ల తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థులను బడిలోకి రావటానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

**- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

ఆదోని/ ఏప్రిల్:-04 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్)లిడివిజన్లో బడి బయట ఉన్న విద్యార్థులను బడిలోకి తీసుకునిరావటానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విద్యశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ వెల్ఫేర్ , కె.జి.బి.వి హాస్టల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డివిజన్లో ఎక్కువగా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి స్కూల్లో చేర్పించే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వివిధ కారణాల చేత విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఆ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించి వారికి పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజన్లో ఏర్పాటుచేసిన సీజనల్ హాస్టల్ ను మండల విద్యాశాఖ అధికారులు ఎప్పటి అప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివృత్తి చేసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టల్లో, విద్యాసంస్థల వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.లిఈ సమీక్షా సమావేశంలో డిఎల్పిఒ శ్రీమతి నూర్జహాన్, డిప్యూటీ డి.ఈ.ఓ వెంకట రమణ రెడ్డి, బి.సి. వెల్ఫేర్ అధికారి రాజ కుళ్లాయప్ప తదితర అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జయంతి సభలను విజయవంతం చేయాలి:



## జయంతి సభలను విజయవంతం చేయాలి:కెవిపిఎస్ జిల్లా కమిటీ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04, (నిజం న్యూస్).
ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి సభలను విజయవంత చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య, దుడ్డెల రామ్మూర్తి కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని గుండ్లకుంట, హనుమంతరావు నగర్ కాలనీలో కెవిపిఎస్ టౌన్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, జిల్లాకార్యదర్శి దుడ్డెలల రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామ గ్రామాన నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించినట్లు వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కుల వివక్షత వ్యతిరేక పోరాట రూపాల పై కెవిపిఎస్ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మీ అందరికీ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కల్పించిన మిర్యాలగూడ ప్రణయ్ హత్య కులదృహంకర హత్యగా భావించి దోషులపై న్యాయస్థానం కఠిన చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. మతాలు వేరైనా కులాలు వేరైనా మనుషులంతా సమానంగానే ఉండాలని కెవిపిఎస్ భావిస్తుందని నాయకులు ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మచ్చ వెంకన్న, సూర్ణపు ముత్తయ్య, పూల సురేష్, జల్లె సతీష్, కందులి రాంబాబు, పాక నాగార్జున, దుడ్డేల యుగంధర్, బొల్లంపల్లి సురేష్, వంకాయల చంటి ,గార్లపాటి వివేక్, పూల ఉపేందర్ ,మాదాసు రాజు, తప్పెట్ల యాకన్న, శేషం చిన్ని వేమూరి సర్వ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ విజయవంతం చేయాలి...

### - బిడోర్నకల్ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్0 4. (నిజం న్యూస్)రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మీద ఇంత త్వరగా ఊహించలేనంత వ్యతిరేకత వస్తుంది అని మనం అనుకోలేదని, కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ఏమన్నాడు... మహిళలకు ఇస్తా అన్న 2500/-,పింఛన్లు 4000/- పెంచుతా అని,రైతు బంధు 15000 ఇస్తా అని,ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇస్తా అన్నాడు ఇపుడు ఆ పథకాలు ఎటుపోయయ్ అని అడుగుతున్న మీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం వెనకబడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి,వీరి చేతుల్లో నుండి రాష్ట్రన్ని ప్రజల్ని కాపాడుకోవాల్సిన అవసరం మన బి ఆర్ ఎస్ పార్టీ కి ఉందని,మూసి సుందరికారణ పేరుతో చుట్టూ పక్కల ఉన్న పేదల ఇండ్ల పై జులుం చూపిస్తూ,లక్ష యాబై కోట్ల సొమ్ము కాలయాపన చేసే పరిస్థితి,హెచ్ సి యు భూముల విషయం లో కనీస అవగాహన లేకుండా ముందుకు వెళ్లే ప్రయత్నం,అక్కడ విద్యార్థులను ఇబ్బంది పెట్టే ప్రక్రియ మొదలు పెట్టడం.పార్టీ మారిన ఎమ్మెల్యే ల విషయంలో సుప్రీంకోర్టు మొట్టికాయలు ఎసిన రేవంత్ రెడ్డి తీరులో మార్పు రాకపోవడం శోచనీయం.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యులు మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి వేధించడం ఒక్కటే తెల్సు.స్థానిక ఎమ్మెల్యే ని తానంచర్ల లో రైతు బంధు రాలేదని ఒక రైతు అడిగితే మా దగ్గర పైసల్ లేవు అనబట్టే,ఇవాళ ఒక్క చెరువులో కూడా నీళ్లు నింపే ప్రయత్నం చేయని ప్రస్తుత ప్రభుత్వం.ఎండుతున్న పొలాలు చూస్తుంటే ప్రాణం తరుక్కు పోతుందని,ప్రజా సమస్యలపై బి ఆర్ ఎస్ పార్టీపోరాటంచేస్తుందని,ప్రజలకుఅండగా కేసీఆర్ ఉన్నాడని అన్నారు.ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ విజయవంతం చేయాలని కోరిన సత్యవతి రాథోడ్.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోగిరిజనతాండలను,గూడేను గ్రామ పంచాయితీ లు



చేసిన ఘనత కేసీఆర్ ది,బి ఆర్ ఎస్ పార్టీ ది అని సత్యవతి రాథోడ్ అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి యస్ రెడ్యానాయక్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ శ్రీమతి మాలోత్ కవిత. డోర్నకల్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# భర్తను ప్రియుడు ద్వారా హత్య చేపించిన భార్య...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04,( నిజం న్యూస్).తేదీ 1-04-2025 నాడు, ఒక మగ వ్యక్తి మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోరింగ్ తండా సమీపంలో చనిపోయి ఉన్నాడాని అట్టి విషయంలో ఫిర్యాదు రాగా గుర్తు తెలియని వ్యక్తులు పార్థసారథి అనే వ్యక్తిని చంపినారు. అనే ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు. దర్యాప్తులో భాగంగా విచారణ సమయంలో పార్థసారథి యొక్క భార్య అయిన తాటి స్వప్నకు గవర్నమెంట్ టీచర్ అయిన వెంకట విద్యాసాగర్ అనే వ్యక్తికి పరిచయము అక్రమ సంబంధం ఉన్నాయని విషయాలు పెద్ద మనుషుల సమక్షంలో దానిని సాల్వ్ చేసుకోవడానికిప్రయత్నించినారు, అయినప్పటికీ వారిద్దరూ ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ విషయంలో భార్యాభర్తలకు చాలాసార్లు గొడవలు అయినాయి. హెచ్చరించిన కూడా వినలేదు వారిపై మాకు అనుమానం ఉన్నదని విషయం తెలియపరచగా, దానిలో భాగంగా ఈరోజు స్వప్నను సాగర్ ను విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నారు. ఆ నేరం లో భాగంగా, ఈ విషయంలో ఇద్దరినీ విచారించగా వారిద్దరూ చాలా సంవత్సరాల నుండి వారి యొక్క సంబంధాన్ని కొనసాగిస్తున్నారు, ఈ మధ్యలో స్వప్న భర్త అయినా మృతుడు మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి లో గవర్నమెంట్ ఉద్యోగం చేస్తుండగా అస్తమానం మృతుడు భార్యను అనుమానిస్తూ వీడియో కాల్స్ లో ఇబ్బంది పెడుతుండగా తనని అడ్డుతప్పించాలని ఉద్దేశంతో స్వప్న సాగర్లు, వినయ్ కుమార్, శివశంకర్ మరియు వంశీ ల సహాయంతో పార్థసారథిని హత్య చేయుటకు ఐదు లక్షల రూపాయలు సుపారిగా ఇచ్చుటకు ఒప్పుకున్నారు. దానిలో భాగంగా సాగర్ ఉగాది సెలవులకు మార్చి 28వ తేదీన కొత్తగూడెం వచ్చి అక్కడ నుండి మరల మార్చి 31వ తేదీన తిరిగి డ్యూటీ జాయిన్ అవ్వడం కోసం దంతాలపల్లి వెళుతుండగా, ఈ విషయమును పార్థసారథి భార్య అయిన స్వప్న, సాగర్ కు ఫోన్ ద్వారా తెలియపరచగా అదే విషయాన్ని సాగర్ ఒక ఇనోవా క్రిస్ట బండిని, కొంత సొమ్మును ఇచ్చి హత్య చేయుటకు పంపినారు. వారు వచ్చి మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో హత్య చేసినారు అని విదారణలో తెలిసింది. ప్రస్తుతము తాటి స్వప్న వెంకట విద్యాసాగర్ ను అరెస్ట్ చేయడం జరిగింది. మిగిలిన వారి కోసం పోలీస్ బృందాలు వెతుకుతున్నాయి.ఇట్టి విషయంలో వేగంగా స్పందించి వారిని అరెస్ట్ చేసే విషయంలో చొరవ చూపినందుకు మహబూబాబాద్ డిఎస్సీ ఎన్. తిరుపతి రావు




ని, మహబూబాబాద్ రూరల్ సిఐ పి. సర్వాయ్య ని, బయ్యారం సిఐ బి.రవికుమార్ ని, గూడూర్ సిఐ జి. సూర్యప్రకాష్ ని, ఎస్ బి సిఐ చంద్రమౌళి ని, సి సి ఎస్ సే ఐ హాతీరాం ని మహబూబాబాద్ రూరల్ ఎస్సై, వి. దీపికా ని, గూడూర్ ఎస్సై బి.గిరిధర్ రెడ్డి ని, కేసముద్రం, బయ్యారం, కురవి ఎస్సై లను, ఐటీ కోర్ స్టాఫ్ ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించినారు.

# ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

### - తొర్రూర్ మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




తొర్రూరు ఏప్రిల్ 04(నిజం చెప్పుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అమీర్, తొర్రూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్ అన్నారు.. ఈ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ను పోస్టర్ ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుంది అని అన్నారు.. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని తెలియజేశారు.. ఎస్ఎఫ్ఐ సంఘం భగత్ సింగ్ వర్ధంతి జయంతి సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు.. నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని ,ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థులు విద్యార్థి సంఘాలు ఎటువంటి నినాదాలు చేయకూడదని ర్యాలీ నిర్వహించకూడదని ఇచ్చిన సర్కులర్ నీ వెన్నకి తీసుకోవాలని,హెచ్.సి.యు 400 ఎకరాల భూమినీ వేలం వేయవద్దని నిరంతరం పోరాటం చేస్తుంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల ఉపాధ్యక్షుడు మహేష్,వినయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి

### -బిగిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి.
### - విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి.
### -ాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్04,( నిజం న్యూస్)శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు.ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని,గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగుచర్యలుతీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్



రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి,ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపరెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం ఎఫెక్ట్



**వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు**

- పట్టించుకోని మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు
- నీటి వృధాపై వార్డ్ సభ్యుల ఆగ్రహం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 3(నిజం చెపుతాం న్యూస్)
ఒకపక్క ఎండలు రోజుకింత ముదురుతూ కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దటి వెలుకుంటుంటే మరికొన్ని చోట్ల మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంతో తాగునీరు వృధాగా పోతోంది. నీటి వృధాను అరికట్టాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నర్సంపేట 17 వార్డ్ లో మార్కెట్ సమీపంలో సైడ్ కాలువ వేస్తుండగా మిషన్ భగీరథ పైప్ కి రంధ్రం కావడం తో తాగునీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై వార్డ్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి నీటి వృధాను అరికట్టాలని మిషన్ భగీరథ అధికారులను మరియు మున్సిపల్ అధికారులను కోరారు.

నిజం చెపుతాం Nijam Cheputham తెలుగు దినపత్రిక
Nijam Cheputham Daily Newspaper 04-04-2025 - TS&AP Edition
https://www.nijamnews.in/clip/118452

### - నిజం చెపుతాం న్యూస్ లో ప్రచురించిన వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు అనే శీర్షిక కు తక్షణమే స్పందించిన మున్సిపాల్, మిషన్ భగీరథ అధికారులు
### - నిజం న్యూస్ ఇంచార్జి రవి కి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వార్డ్ ప్రజలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 4 (నిజం న్యూస్)నర్సంపేట 17 వ వార్డు మార్కెట్ సమీపంలో సైడు కాలువలు వేస్తుండగా పైప్ కి రంధ్రం కావడం తో నీరు వృధాగా పోతుండగా వార్డ్ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. అటు గ వెళ్తున్న రిపోర్టర్ రవి చూసి శీర్షిక రాశాడు. నిజం చెపుతాం న్యూస్ లో ప్రచురించిన వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు అనే శీర్షిక కు తక్షణమే స్పందించిన మున్సిపాల్, మిషన్ భగీరథ అధికారులు వెంటనే మరమ్మతులు చేయించడం తో వార్డ్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు,నిజం న్యూస్ రిపోర్టర్ కి ధన్యవాదములు తెలిపారు.




# శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

తొర్రూరు ఏప్రిల్ 04 (నిజం చెప్పుతాం) తొర్రూర్ పట్టణం నందలి శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని అదేవిధంగా వాళ్లు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుంది. కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారు కానీ శ్రీ నలంద పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ అనేది యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు




చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ డి .యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్యలు తలెత్తకుండా చూడండి

**- మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్**
**- రానున్న వేసవిలో నీటి సమస్య లు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి, పంపు ఆపరేటర్లకు ఆదేశాలు జారీ.**
**- ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా 100 శాతం పన్నులు వసూలు అయ్యేలా చర్యలు.**
**- ఆస్తి పన్నులపై 5 శాతం రాయితీ.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 4: భూపాలపల్లి కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయపు సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఇచ్చినటువంటి ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులుపై 5 శాతం రాయితీ గూర్చి, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ 2020 యొక్క 25 శాతం రాయితీ గూర్చి ప్రజలలో విస్తృత ప్రచారణ జరిపి టాక్స్ వసూలు, %ూ=ూ% స్కీమ్ ద్వారా పన్నులు వసూలు100 శాతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్యలు రాకుండా నిరంతరంగా పర్యవేక్షించాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కు మరియు పంపు ఆపరేటర్లకి ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి సమావేశానికి మున్సిపల్ మేనేజర్ టి రమేష్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రజనీకర్, టెక్నికల్ ఆఫీసర్ బి మానస, టిపిబిఓ దేవేందర్ రెడ్డి, కార్యాలయపు అధికారులు మరియు సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**- వైద్యులు దేవులతో సమానం మంత్రి సీతక్క.**




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధానఆసుపత్రిసూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిజిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చువాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామ రైతువేదికలో పిఎసిఎస్, ఐకెపి పీపీసీ నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతుల కోసం కొనుగోలు కేంద్రంలో టెంట్ , తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు తప్పక రిజిస్టర్ నిర్వహించాలని, రైతులు ధాన్యం తెచ్చినప్పుడు తేమ ఎంత ఉంది అనే విషయాలను అందులో రాయాలని సూచించారు. సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు. సన్న రకం వరి ధాన్యానికి, దొడ్డు రకానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లుకు పంపిన వెంటనే ట్రక్ షీట్ తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు చేరే విధంగా పనిచేయాలన్నారు. అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓ లను సంప్రదించలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణకు వచ్చిన పి పి సి నిర్వాహకులను కొందరిని పిలిచి వారికి ఇంత మేరా అర్థమైంది అనే విషయాన్ని పరీక్షించి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా సహకార అధికారి ప్రసాదరావు, తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీంద్ర, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి


**- సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.**




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలుపైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించిసన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.జిల్లాలో 1702.096 మెట్రిక్ టన్నుల పంపిణీలిజిల్లాలో మొత్తం 222 రేషన్ దుకాణాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మొత్తం 91563 రేషన్ కార్డులు ఉండగా, 257841 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 1702.096 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

**- నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలి**
**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,**
**- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్**


ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు.రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.జిల్లా స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు వేగంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. సన్న బియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం జగన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రజనీకాంత్ 'కూలీ' విడుదల తేదీ ఖరారు

సూపర్ స్టార్ రజనీకాంత్, ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనకరాజ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న తాజా చిత్రం కూలీ. భారీ అంచనాలు ఉన్న ఈ మూవీ విడుదల తేదీని తాజాగా మేకర్స్ ఖరారు చేశారు. ఆగస్టు 14న సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ మేరకు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేసింది. ఇక లోకేశ్ కనకరాజ్ సినిమాలకు యూత్ ఆడియన్స్ లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈయన రేంజ్ వేరే. అలాంటి దర్శకుడితో సూపర్ స్టార్ జతకడుతుండడంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా, ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ వంటి సూపర్ స్టార్స్ కూడా అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.

# నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## - రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గం లోని పానగల్ మండలంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మండలంలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ఒక షాది ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లాలు, మున్సిపాలిటీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారనీ రూ.50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం ఉంటుందనీ, రెండు లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇవ్వడం, ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీస్, ఈ డబ్ల్యూ ఎస్ నిరుద్యోగులు సకాలంలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఇతర ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఇకనుంచి ప్రతి నెల నాణ్యమైన సన్న బియ్యం





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.

పెబ్బేరు మండల కేంద్రంలోని మూడవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.తహసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీంద్ర, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంపీడీవో కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు వేగంగా గ్రౌండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారి నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ నెలాఖరులోపు నిర్మాణాన్ని పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ విభాగం డి ఈ విఠోబాకు సూచించారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కి భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత..

## - నాగర్ కర్నూలు జిల్లా అధికారులకు బిఐఎస్ బ్రోచర్ అందజేత బిఐఎస్ ఆర్గనైజర్స్..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నేడు అందజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కి బిఐఎస్, యాప్ గురించి వివరించడం జరిగింది.భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు వాహనాలు పరికరాలు పనిముట్లు తినుబండారాలు ఆహార ఉత్పత్తులు వంట నూనెలు ఆభరణాలు వస్త్రములు, మందులు ఎరువులు పురుగు మందులు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర



తయారీ తేదీ కాలపరిమితి వారంటీ గ్యారెంటీ మొదలగును అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, నాగర్ కర్నూల్ వినియోగదారుల మండల్ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్, ప్రవీణ మేడం, దయాకర్, పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం





## - తెలంగాణ డిజిపి డా జితేందర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాంప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలంగాణ రాష్ట్ర డిజిపి డా" జితేందర్ ఐపీఎస్ అన్నారు.అమరచింత మండలం మస్తిపూర్ గ్రామంలో మస్తీపూర్ గ్రామస్తుడైన ఐజిపి రమేష్ రెడ్డి ఐపీఎస్ మరియు గ్రామస్తులు సహకారంతో సహకారం ఏర్పాటు చేసినతో సీసీ కెమెరాలను 46 అధునాతన సీసీ కెమెరాలను అమరచింత మండలం మస్తిపూరు గ్రామంలో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తెలంగాణ డిజిపి డా"జితేందర్ ఐపీఎస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్,గుర్నాథ్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్,మల్టీజోన్ -2 ఐజి, శ్రీ సత్యనారాయణ ఐపీఎస్, జోగులాంబ జోన్ డిఐజి, శ్రీ ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్, గారు వనపర్తి ఎస్పీ, శ్రీ, రావుల గిరిధర్ ఐపీఎస్, గార్లతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి డా జితేందర్ ఐపీఎస్ మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ డిజిపి డా జితేందర్ ఐపీఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను డిజిపి గారు కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాలకు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల అమరచింత మస్తీపూర్ నుండి జిల్లా కమాండ్ కంట్రోల్ కు మరియు హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వ్యాపారస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో మస్తీ పూర్ గ్రామంలోనే కాకుండా మక్తల్ నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు.జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని అమరచింత నుండి కాకుండా హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మస్తీపూర్ గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఐజి, రమేష్ రెడ్డి ఐపీఎస్ ని, గ్రామస్తులను డీజిపి గారు అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి గారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి శ్రీ రమేష్ రెడ్డి ఐపీఎస్, మల్టీజోన్ -2 ఐజి, శ్రీ సత్యనారాయణ ఐపీఎస్, జోగులాంబ జోన్ డిఐజి, శ్రీ ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్,వనపర్తి ఎస్పీ, శ్రీ, రావుల గిరిధర్ ఐపీఎస్,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు ,ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవనానికి భూమి పూజ చేసిన తెలంగాణ డిజిపి డా.జితేందర్ ఐపీఎస్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)జూరాల డ్యాం భద్రతకు సందర్శకులకు చెక్ పోస్ట్ అందుబాటులో ఉంటుందిఅత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణంను త్వందరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డా. జితేందర్,ఐపీఎస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ తెలిపారు. జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణానికి డీజీపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గురునాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏం.రమేష్, ఐపీఎస్., మల్టీ జోన్ -%××% ఐజిపి శ్రీ వి.సత్యనారాయణ, ఐపీఎస్, జోగుళాంబ జోన్ - 7 , డి . ఐ.జి శ్రీ ఎల్. ఎస్. చౌహాన్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,గార్లతో కలిసి భూమి పూజ నిర్వహించి శంకు స్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం నూతనంగా నిర్మించే జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ ప్రదేశంలో మొక్కలు నాటారు.ఈ సందర్బంగా డిజిపి మాట్లాడుతూ... అత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ అవుట్ పోస్టు నూతన భవనాన్ని 1 కోటి 50 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ అమరచింత మండలం జూరాల పోలీస్ అవుట్ పోస్ట్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయమని అమరచింత మండల ప్రజల కల నెరవేర బోతుందని, పోలీస్ అవుట్ పోస్ట్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని జూరాల పోలీస్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి శ్రీ రమేష్ రెడ్డి ఐపీఎస్,మల్టీజోన్ -2 ఐజి, శ్రీ సత్యనారాయణ ఐపీఎస్, గారు , జోగులాంబ జోన్ డిఐజి, శ్రీ ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్, వనపర్తి ఎస్పీ, రావుల గిరిధర్ ఐపీఎస్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని ధ్వంసం చేస్తున్నారు

కంచ గచ్చిబౌలిలోని చిట్టడవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత నిర్దయగా ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దీనివల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ అడవులను ధ్వంసం చేయడంతో ఓ జింక ప్రాణాలు కోల్పోయిందని, ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికి అంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో హెచ్‌సీయూ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు ఒక జింక వచ్చిందని తెలిపారు. జింకను చూడగానే కుక్కలు మొరుగుతూ దానిపై విచక్షణారహితంగా దాడి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడటంతో హెచ్‌సీయూ విద్యార్థులు, సిబ్బంది వెటర్నరీ ఆసుపత్రికి తరలించారని, కానీ అది మృతి చెందిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయని, వాటిని పట్టణవాసులు ఆదరించి నీళ్లు అందిస్తున్నారని ఆయన చెప్పారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్ కి భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత..

**- బిఐఎస్ ఆర్గనైజర్స్..**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నేడు అందజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కి బిఐఎస్, యాప్ గురించి వివరించడం జరిగింది.భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు వాహనాలు పరికరాలు పనిముట్లు తినుబండారాలు ఆహార ఉత్పత్తులు వంట నూనెలు ఆభరణాలు వస్త్రములు, మందులు ఎరువులు పురుగు మందులు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ గ్యారెంటీ మొదలగును అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, నాగర్ కర్నూల్ వినియోగదారుల మండల్ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్, ప్రవీణ మేడం, దయాకర్, పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్, దేవసహాయం కి భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత..

**- బిఐఎస్ ఆర్గనైజర్స్..**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నేడు అందజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి బిఐఎస్, యాప్ గురించి వివరించడం జరిగింది.భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు వాహనాలు పరికరాలు పనిముట్లు తినుబండారాలు ఆహార ఉత్పత్తులు వంట నూనెలు ఆభరణాలు వస్త్రములు, మందులు ఎరువులు పురుగు మందులు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ గ్యారెంటీ మొదలగును అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, నాగర్ కర్నూల్ వినియోగదారుల మండల్ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్, ప్రవీణ మేడం, దయాకర్, పాల్గొన్నారు.

# 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' సమన్వయ సమావేశం

**- షాద్ నగర్ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ కీలక వ్యాఖ్యలు**



షాద్ నగర్ ఏప్రిల్ 4 ( నిజం చెపుతాం )భారతదేశ చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఎన్నో త్యాగాలు చేసి నిర్మించుకున్న ఈ దేశంలో రాజ్యాంగాన్ని వాటి ఉద్దేశాన్ని, అదేవిధంగా మహనీయుల గొప్పతనాన్ని తెరమరుగు చేసే కుట్రలు జరుగుతున్నాయని అందుకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించడమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' ముఖ్య ఉద్దేశ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎన్ హెచ్ 44 రెస్టారెంట్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా అన్ని బ్లాక్లు, రాష్ట్రాలలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో అభియాన్' కాంగ్రెస్ పార్టీ ప్రచారోద్యమానికి శ్రీకారం చుట్టనుందనీ తెలిపారు.జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుందనీ పేర్కొన్నారు. గ్రామ, పట్టణ స్థాయుల్లో జరగనుందనీ వివరించారు. దేశంలో మత చందోసవాదుల ప్రభుత్వాలు చేస్తున్న విచ్చినాన్ని చూసి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఎమ్మెల్యే శంకర్ గుర్తు చేశారు. 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను కూడా ప్రారంభించనుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన ప్రసంగాన్ని ఉటంకిస్తూ, రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని, బిఆర్ అంబేద్కర్ను బిజెపి అగౌరవపరిచిందని ఆరోపిస్తూ, రాజకీయ వివాదంలో చిక్కుకున్నందున కాంగ్రెస్ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమాన్ని ముఖ్య ఉద్దేశంగా పెట్టుకుందని తెలిపారు. అయితే, చరిత్రలో అనేక సందర్భాల్లో అంబేద్కర్ను అవమానించిన బిజెపి ప్రభుత్వం తన రాజకీయ ఎజెండాను నెరవేర్చుకోవడానికి రాజ్యాంగాన్ని సవరించిందని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు.

# ఇర్విన్ లో పెట్రోల్ బంకును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



మాడ్గుల ఏప్రిల్ 04(నిజం చెపుతాం):మాడ్గుల మండలం ఇర్విన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఆయిల్ కంపెనీకి చెందిన రాఘవేంద్ర ఫీలింగ్ స్టేషన్ ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్, యాదవ్ బంకు నిర్వాహకులు రాఘవేంద్ర గౌడ్ కుటుంబ సభ్యులతో,స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం జరిగిన పూజ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొని రాఘవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.తదుపరి బంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇర్విన్ ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ జీఓ విడుదల అనంతరం శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ఈ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాట్లు చేయలేకపోయామని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఇర్విన్ గ్రామాన్ని తక్షణమే మండల కేంద్రంగా ప్రకటించి ఇర్విన్ గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. బంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్,ఎల్. హెచ్. పి.హెచ్.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్,మాడ్గుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పగడాల రవి,ఎంపిటిసి గ్యార వెంకటయ్య,లాలయ్య గౌడ్, పాలకూర్ల యాదయ్య గౌడ్,బ్రహ్మం గౌడ్,ఆదిమల్ల శ్రీను, చిత్తాపురం నిరంజన్,చిత్తాపురం అనిల్,కడారి అల్లాజి, కాంగ్రెస్ నాయకులు దళపతి గౌడ్,బొడ్డు శంకర్, బిజెపి నాయకులు దామర్ల అశోక్,పేర్ల హరీష్ రెడ్డి,అంతిరెడ్డి రాజు రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ లతో పాటు అధిక సంఖ్యలో పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకుల విమర్శలు

**- రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి నాయకులు..**



మాడ్గుల ఏప్రిల్ 04 (నిజం చెపుతాం): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేయడం వారికి తగదని రంగారెడ్డిజిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, హుస్సేన్,సూదిని గోవింద్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారో చూపించే దమ్ము బిఆర్ఎస్ నాయకులకు ఉందా అని వారు సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018లో ఎన్నికల సమాధార్భంగా అమనగల్ లో నిర్వహించిన బహిరంగ సభలో ఇచ్చిన హామీలు గాలిలో కలిశావి తప్ప ఏ ఒక్కటి అమలు కాలేదని వారు గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సమక్షంలో ఏర్పడి రెండు సంవత్సరాలు గడవక ముందే చేస్తున్న అభివృద్ధి పనులను అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వరుసగా మాజీ మంత్రులను అమనగల్,కడ్తాల్ మండలలో పర్యటనలు చేయిస్తు కుట్రలు చేస్తున్నారన్నారు.అదేవిధంగా రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండబోతుందని వారు చెప్పారు.

# సీతారామకళ్యాణానికి ముస్తాబైన విద్యానగర్

**- శ్రీ కోదండ రామాలయం.**




నేరేడుచర్ల ఏప్రిల్,4 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ శ్రీ కోదండ రామాలయం సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు. సీతారామ కళ్యాణం కు మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కళ్యాణానికి భక్తులందరూ హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం అనంతరం సీతారామస్వామి కళ్యాణం పూర్తి కాగానే శ్రీ విద్యానగర్ కోదండ రామాలయం కమిటీ తరపున భక్తులు ఇచ్చిన విరాళాలతో అన్నదాన కర్యక్రమంనిర్వహించబడుతుంది. సీతారామ కళ్యాణానికి చిన్న పెద్ద తేడా లేకుండా భక్తులందరూ హాజరు కావలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు కోదండ రామాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు దొండపాటి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు చిలకరాజ దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షురాలు పోరెడ్డి సామ్రాజ్యం, సభ్యులు కొణతం అప్పిరెడ్డి, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, చార గుండ్ల శ్రీనివాస్, తాళ్ల నర్సిరెడ్డి,పొన్నం సోమయ్య, శ్రీరామనవమి కమిటీ సభ్యులు కొణతం రంగారెడ్డి, కట్ట భూపాల్ రెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి,యారవ సురేష్, దొండాలింగస్వామి,జంజిరాల శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు, అమ్మనబోయిన సోమయ్య, లింగయ్య, శ్రీరామ్ రెడ్డి, సాయిరాజ్, శంకరాచారి, కొణతం సైదిరెడ్డి, గుంజ రవీందర్, పొన్నం సుఖేందర్ గౌడ్, నగేష్, ఉప్పలయ్య, నీల రామ్మూర్తి, పందిరి బుచ్చిరెడ్డి సమావేశం లో పాల్గొన్నారు. విద్యనగర్ కోదండ రామాలయం తరపున సీతారామ కళ్యాణానికి విద్యానగర్లో భక్తులందరూ వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సీతారామ కళ్యాణం ఊరేగింపులో పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తరఫున తెలియజేస్తున్నాం

# అస్తమించిన వెంపటి సూర్యుడు.. దాయం విక్రం రెడ్డి

**- తుంగతుర్తిలో ఎంతోమంది రాజకీయ నాయకులను చేసిన ఘనత ఆయనదే**

**- విక్రమ్ రెడ్డి మృతితో సంతాపం తెలిపిన పలువు రాజకీయ నాయకులు**



తుంగతుర్తి ఏప్రిల్ 4, నిజం చెపుతాం,తుంగతుర్తి మండల రాజకీయ దిగ్గజం దాయం విక్రమ్ రెడ్డి మృతి చెందడం వెంపటి ప్రజల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తుంగతుర్తి మండలం తో పాటు నియోజకవర్గంలో రాజకీయంలో తనదైన ముద్రను వేసిన విక్రం రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో కన్నుమూశారు. వెంపటి గ్రామంలో మొదటి తరం రాజకీయ నేతలతో కలిసి ఎర్రజెండా పార్టీలో చైతన్య పూరిత రాజకీయాలను సాగించిన విక్రమ్ రెడ్డి రాజకీయల్లో తన దైన ముద్రవేశారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒకటి అడుగులను ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు. ఏకధాటిగా ఎనిమిది సంవత్సరాలు సర్పంచ్ గా కొనసాగడమే కాకుండా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి స్వీకరించి ఆ పదవికి వన్నెతెచ్చారు. వెంపటి గ్రామంలోని కొత్త ఎస్సీ కాలనీ ఏర్పాటులో ఈయన పాత్ర అమోఘం. అప్పటి శాసనసభ్యులు మోతుపల్లి నర్సింలతో కొట్లాడి మరి కొత్త ఎస్సీ కాలనీ రూపాంతరం చెందడానికి దళితులు ఆత్మగౌరంతో తలెత్తుకొని తిరగడానికి ఎంతో కృషి చేశారు. కాలనీ ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కడ లేని విధంగా ప్రతి వీధి వీధి సిసి రోడ్లు దళితుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఒక వెంపటి గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న తండాల అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేశారు. రజాకారులను ఎదిరించి పోరాడిన కుటుంబం నుండి భీమిరెడ్డి వారసత్వం పొందిన వ్యక్తిగా ఎంతోమంది గుండెల్లో నిలిచారు. సిపిఐ పార్టీ నుండి టిడిపి, బిఆర్ఎస్ ఏ పార్టీలో ఉన్న తనదైన ముద్ర వేస్తూ నిరంతరం శ్రామికుడిలా పనిచేశారు. వెంపటి గ్రామంలో నవీన యువజన సంఘం ఏర్పాటు చేసి కబడ్డీ క్రీడలకు వన్నె తెచ్చారు. అదేవిధంగా ఎంతో మంది పేద గ్రామీణ క్రీడాకారులు ఎదగడానికి విక్రమ్ రెడ్డి ఏర్పాటు చేసిన యువజన సంఘం దోహద పడింది. అదేవిధంగా మండలంలోని మొట్టమొదటిసారిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అనేక పుస్తకాలను అందుబాటులో ఉంచిన మహనీయుడు. అలాంటి వ్యక్తి నేడు అస్తమించడంతో వెంపటి గ్రామం గొల్లుమంది, గడపగడప మూగబోయింది, విక్రమా నువ్వు ఎక్కడ అని తల్లడిల్లింది. ఆయన మృతితో గ్రామస్తులతో సహా పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు...

# రైతులు నూతన సాంకేతిక పద్ధతలు పాటించాలి



గరిడేపల్లి ఏప్రిల్ 4 (నిజం చెపుతాం) కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో శుక్రవారం రోజు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు, స్పెషల్ ప్రాజెక్ట్ కింద రైతు సద్దస్సు ఏర్పాటు చేసినట్టు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. షేక్ ఎన్ మీరా, డైరెక్టర్, ఐసిఏఆర్- అటరీ, హైదరాబాద్ వారు ముఖ్య అతిథిగా పాల్గొనారు. తదుపరి వారు మాట్లాడుతూ భూమి యొక్క ఆరోగ్యం కాపాడుకోవడం మన అందరి భాద్యత మరియు సాగు ఖర్చులను తగ్గించడానికి రైతులు నూతన సాంకేతిక పద్దతలు అనుసరిచాలి అని అన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం లబిస్తుందని వివరించారు. రైతుల ఉత్పతులు స్థానిక మార్కెట్లలో విక్రయించే బదులు వారి స్వంత ఉత్పత్తులను ఎఫ్ పి ఓ ద్వారా ఎగుమతి చేయాలని అన్నారు. అలాగే చిరు ధాన్యాలతో విలువ ఆదారిత ఉత్పత్తులు మరియు పెరటి కోళ్ళ పెంపకం ద్వారా గ్రామీణ మహిళలు ఉపాధి పొందవచ్చునని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో డా. యం.స్నేహలత ఎస్ ఏ ఐ ఆర్ డి కె వి కె సెక్రటరీ వారు పాల్గొని కే.వీ.కే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి విచ్చేసిన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీదర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అదికారి- సూర్యపేట ముఖ్య అతిదీ గా పాల్గొని వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి వాతావరణాన్ని తట్టుకునే పంటలను ఎంచుకోవాలి అని అన్నారు. చివరగా గడ్డిపల్లి కే.వి.కే శాస్త్రవేత్తలు తయారుచేసిన అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు కరదీపకలు విడుదల చేశారు. నేరుగా విత్తే వరి సాగు(డి ఎస్ ఆర్), ఎస్ సి ఎస్ పి మరియు టి ఎస్ పి ప్రాజెక్ట్ కింద కొంత మంది రైతులకు కావలసిన డ్రమ్ సీడెర్లూ, బ్యాటరీ స్ప్రేయర్లు మరియు వర్మి బెడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు సిహెచ్. నరేశ్, ఏ.కిరణ్, డా. టి. మాధురి, డి. ఆదర్శ్, ఎన్. సుగంది, ఏ.నరేశ్, ఎం. సైదులు, బి.ఉపేందర్ మరియు 10 మండలాల నుంచి 378 మంది రైతులు పాల్గొనారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఎంపీడీవో కి జిపి కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది**
**- సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్**

గరిడేపల్లి ఏప్రిల్ 4 (నిజం చెపుతాం) గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల ఎంపీడీవో ను కోరి లేని పక్షంలో సమ్మెకు దిగవలసి వస్తుందని నోటీసు ఇవ్వడం జరిగింది. శుక్రవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడుతూ ట్రెజరీలో నిలిచిన 2024 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రెండవ పి ఆర్ సి ని వర్తింపచే సి ప్రస్తుత తం ఇస్తున్న వేతనాలను 18 వేలకు పెంచాలని 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్



నెల 19 వరకు పరిష్కారం చూపాలని లేనియెడల ఏరోజైనా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు యాకోబు తెలిపారు. పంచాయతీ కార్మికుల పరిష్కారానికి ముఖ్యమంత్రి స్పందించాలని వేతనాలు చెల్లింపులు లో జరుగు జాప్యానికి శాస్త్ర పరిష్కారం చూడాలని యాకోబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు, బాలకృష్ణ, వీరస్వామి, వరప్రసాద్, మామిడి గోపి, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భారత భూమాతకు వక్ఫ్ సంకెళ్ల విముక్తి ఘట్టం అద్భుతం : పోకల

గరిడేపల్లి ఏప్రిల్ 4 (నిజం చెపుతాం)ఒకే దేశం - ఒకే చట్టం పేరుతో అద్భుత ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి భారత భూమాత సంకెళ్ల బంధ విముక్తి కోసం వక్ఫ్ బోర్డు విషకోరలను పార్లమెంటులో పెకిలించి వేసిన రసవత్తర ఘట్టం చిరస్మరణీయమని భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు శుక్రవారం రోజు పత్రిక ప్రకటనలో తెలిపారు. వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్రంలోని భారతీయ జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిపాదిత సవరణ బిల్లు ఆమోదం పొందిందన్నారు. అబ్బుల్లాలు కాని వాళ్ళ తల మీద ఖాన్ గ్రేస్ పెట్టిన బస్మాసుర హస్తం నుంచి బంధ విముక్తులను చేసిన ఘనత భారతీయ జనతా ప్రభుత్వాన్నిదన్నారు. విపక్షాల విమర్శలను తిప్పుకొడుతూ సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ 38 సార్లు సమావేశమై 112 గంటలు చర్చలు జరిపి 286 సంస్థల అభిప్రాయాలను సేకరించి పలు సవరణలు మార్పులతో బుధవారం ఆమోదించిందని తెలిపారు. ఇట్టి వక్ఫ్ బోర్డులోని ఆస్తుల ప్రయోజనాలను పొందే వారి జాబితాలో తొలిసారి పాస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, నిరుపేద ముస్లింలకు, అనాధలకు లబ్ధి చేకూర్చే విధంగా రూపొందించబడిందన్నారు. భారతదేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్



లాంటి చట్టాలను రద్దు పరచడం గొప్ప విషయం అన్నారు. 500 ఏళ్ల రామ మందిరం కళను సాకారం చేసి, సి ఏ ఏ ను అమలు పరచడం యావత్ జాతికి గర్వకారణం అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి, మదర్సాలా నియంత్రణ, అందరికీ ఒకేలా జనాభా నియంత్రణ చట్టం, దేవాలయ - ప్రార్థన మందిరాల చట్టం రద్దు, రాజ్యాంగంలో అక్రమంగా జొప్పించిన పదాల తొలగింపు లాంటివి చేపట్టి పటిష్ట నవ భారతం నిర్మించాలని కోరారు.

# బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ కార్యక్రమం



హుజూర్ నగర్ ఏప్రిల్ 4 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో లిప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును
శుక్రవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది,అనంతరం లిశ్రీ గోదా వేణుగోపాల భజన భక్త బృందం వారిచే అత్యంత వైభవంగా భజన కార్యక్రమం జరిగినది



గోపూజ కు సహకరించిన భక్తులు వీరవెల్లి కిషోర్ ధర్మపత్ని నవ్య దంపతులుఈ కార్యక్రమంలో:- ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగాకవితవేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు గెల్లి అప్పారావు. యరగాని గోపాలం. కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా. అనిల్ కుమార్. నరసయ్య. అశోక్. రాధ. ప్రవళిక. పుష్ప. నవ్య. సీతమ్మ. మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# సేవా భావంతో ముందుకు వచ్చిన దాతలు

**- రాచాపూర్ లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి బోరు, మోటారు పంపు సెట్ ఉచితం,**
**- గ్రామ అభివృద్ధి కమిటీని అభినందించిన గ్రామస్తులు.**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 4, (నిజం చెపూతం)లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ లో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయము కలదు. ప్రతి మంగళవారం,శనివారం రోజున గ్రామానికి చెందిన భక్తులు మరియు ప్రజలు ఎక్కువ సంఖ్యల వచ్చి పూజలు నిర్వహించడం జరుగుతుంది. అట్టి దేవాలయానికి నీటి సదుపాయం లేకపోవడం వల్ల మరియు పక్కనే ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి నీటి సదుపాయం కొరకు గ్రామ అభివృద్ధి కమిటీ కలిసి వారిని అడగగా భగవద్గీత బోర్వెల్స్ రెడ్ల వెంకటేష్ ఆ దేవాలయానికి ఉచితంగా 170 ఫీట్ల బోరు పాయింట్ మరియు 40 ఫీట్ల కేసింగ్ అంటే దాదాపు 32500 రూపాయలతో ఉచితంగా వేయడం జరిగింది. అదేవిధంగా బోరు పంపుసెట్టు 1 హెచ్ పి మోటారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దుకాణమతను కిషోర్ ఉచితంగా 9000



రూపాయలతో, మరియు ఉమామహేశ్వర దుకాణమతను రవి పైపులు, స్టాటరు ఇతర సామాగ్రి 9000 రూపాయలతో దాదాపు మొత్తం కలిసి గ్రామం మీద 50వేల రూపాయలతో ఉచితంగా బోరు పాయింట్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పుట్టి చిన్నయ్య, ఇర్ల ముత్యం, బూసి రాకేష్, చిట్యాల రమేష్, నాయిడి రాజశేఖర్, మజ్జిగ నరేష్, రాందేని భీమేష్, మల్లబోయిన రాములు, బన్నెబోయిన ప్రశాంత్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఆలయ చైర్మన్‌గా ఉద్యమ నాయకుని గుర్తించిన ఎమ్మెల్యే

**- ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ ఎన్నిక పట్ల హర్షం**

తుంగతుర్తి ఏప్రిల్ 4 నిజం చెపుతాంతుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు ఎనగందుల సంజీవను బహుముఖ పోటీలో ఉన్నప్పటికీ శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్గా, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం ఎంపిక చేయడం పట్ల పద్మశాలి కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న శ్రీరామనవమి పండుగను ఐకమత్యంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు. ఆలయ అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్ కు ఆనాడే బీజం పడింది వాయుసేన ఆమోదం పట్ల హర్షం

**- మాజీ ఎంపీ సోయం బాపురావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)పార్లమెంట్ సభ్యునిగా ఆదిలాబాద్ ఎయిర్ ఫోర్స్ ఏర్పాటు కోసం చేసిన కృషివల్లే ఈరోజు వాయు సేన ఆమోదం తెలిపిందని మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు తెలిపారు. ఎంపీ గా ఉన్న హయం లో ప్రధాని మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్రపతి గౌరవ ద్రౌపది ముర్ము తో పలువురు కేంద్ర మంత్రులను కలిసి స్వయంగా విన్నవించడం జరిగిందనీ అన్నారు. ఆదిలాబాద్ లో పౌర విమాన సేవలతో పాటు కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న ఎయిర్ పోర్టు స్థలంలో కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ ఫోర్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని రాతపూర్వకంగా వినతి పత్రాలు కూడా సమర్పించినట్లు తెలిపారు. గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెండింగ్ లో ఉన్న ఫైళ్ళకు ఎన్ఓసి ఇవ్వకపోవడం వల్లే ఇంతకాలం జాప్యం జరిగిందని ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోనే పెండింగ్లో ఉన్న ఫైళ్ళకు పరిష్కారం లభిస్తుందని, కేంద్రానికి సీఎం స్వయంగా ఉత్తరాలు రాయడం జరిగింది అన్నారు. కేంద్ర మంత్రులను కలిసి సమస్యను వివరించడం ద్వారానే ఆ సమయంలోనే సర్వేలు ప్రారంభించడం జరిగిన విషయాన్ని సోయం బాబూరావు గుర్తు చేశారు .కాగ అధికారులు చేపట్టిన సర్వేలు పూర్తి కావడంతోనే పౌరావిమాన



అధికారులు రన్ వే ప్రతిపాదనలు, టర్మినాల్, మౌలిక వసతుల ఏర్పాట్ల, శిక్షణా కేంద్రానికి అవసరమయ్యే ప్రతిపాదనలు ఇతర అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిందని మాజీ ఎంపీ సోయం బాపూరావు పెర్గోన్నారు. వాయుసేన ఏట్టకే లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల సోయం బాపూరావు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సోయం కృతజ్ఞతలు తెలిపారు.

# సత్తా చాటిన కాజ్జర్ల పాఠశాల విద్యార్థులు

తలమడుగు ఏప్రిల్ 04(నిజం చెపుతాం ): ఇటీవల విడుదల చేసిన 5 వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రాథమిక పాఠశాల కాజ్జర్ల నుండి ఏడుగురు విద్యార్థులు అభినందన్ భానుతేజ రోషిత విగ్నేష్ కావేరి స్నేహిత్ వెంకటేష్ ఎంపిక కావడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు విద్యార్థులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని గురుకుల చదువు భవిష్యత్తు వెలుగు ను ఇస్తుందని ఎందరో మేధావులు గురుకుల ల నుండే తయారు అయ్యారని ఎంపిక అయిన విద్యార్థులు ఇంకా కాష్టపడి తల్లి తండ్రుల కలలకు అనుగుణంగా ఉన్నతమైన జీవితం లో స్థిరపడాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థుల గెలుపు కు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు లను సిబ్బంది ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఉ



పాధ్యాయులు సంతోషి శంకర్ శ్రీలత ఎలిజిబిత్రాణి విద్యార్థులు పాల్గొన్నారు

# అటవీ భూములను అన్యక్రాంతం చేస్తే కఠిన చర్యలు

**- అటవీ రెవెన్యూ భూముల పరిష్కారంలి దిశగా చర్యలు చేపట్టాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 4 (నిజం చెబుతాం ప్రతినిధి )అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని విలువైన భూములను అన్యక్రాంతం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారంపై అధికారులతో ఆమె జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, రెవెన్యూ శాఖల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఎకరా భూమి విలువైనదని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులను తక్షణమే గుర్తించి,



రెగ్యులర్ సర్వేలు నిర్వహించాలన్నారు. అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా సర్వే అధికారులు మ్యాప్ లను తయారు చేయాలని, అటవీ, రెవెన్యూ శాఖలలో ప్రజల భూ సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యలకు సంబంధించి కోర్టుల ఆదేశాల ప్రకారం అటవీ, రెవెన్యూ భూవివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**- కూలీలకు నీళ్లు ఓఆర్ఎస్ అలాగే సేద తిరెందుకు నీడ కల్పించాలని ఆదేశం**

తలమడుగు ఏప్రిల్ 04(నిజంచెపుతాం ): మండలంలోని తలమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో శేకర్ శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతం వద్ద కొనసాగుతున్న సమంతర ఖండిత కందకాల పనులను ఆయన తనిఖీ చేశారు. కూలీల మాస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉపాధి కూలీలకు పని కల్పించేందుకు అవసరమైన పనులను చేయించడానికి ఈజీయస్ అధికారులు శ్రద్ద చూపాలని జాబ్ కార్డు కలిగి పని కావాలని అర్జీ పెట్టుకున్న కుటుంబలకు తప్పనిసరిగా పని చూపాలని తెలిపారు అలాగే ఎండలు విపరీతంగా ఉన్నందున కూలీలు ఉదయము పూట పనులకు వెళ్లాలని సూచించారు. వేసవి నుండి దాహార్తిని తీర్చుకునేందుకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటిని అందుబాటులో ఉంచాలని



ఈజీఎస్ సిబ్బందికి సూచించారు అలాగే కూలీలు ఎండ నుండి సేద తీరేందుకు అవసరం అయినా ఏర్పాట్లు చేయాలన్నారు. చేసిన పని కొలతల మేరకు కూలీలకు కూలి డబ్బులు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కూలీలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

## - రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డ



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 04 (నిజం చెపుతాం)సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి, జిల్లాల కలెక్టర్లతో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ, ఇప్పటివరకు జిల్లాల వారీగా పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరు పేద ప్రజలకు అందాలని సూచించారు. సన్నబియ్యం రవాణాకు సంబంధించి అదనపు లారీలను సమకూర్చుకోవాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారితో కలిసి స్వీకరించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను మంత్రికి, సి ఎస్ కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల జిల్లా ప్రజల నుండి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. సన్న బియ్యం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లను చేశామన్నారు. ప్రతి నెల సన్నబియ్యాన్ని సమయానికి ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. త్వరలోనే సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో తయారు చేసిన భోజనాన్ని స్వీకరిస్తామన్నాని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను ఎత్తివేయాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



భద్రాచలంఏప్రిల్ 4, (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని కుంజా ధర్మా ఇంటి వద్ద జరిగిన ప్రెస్ మీట్ లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ వెంకటాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజశేఖర్ పై నాటకీయంగా జరిగిన కుట్ర పరిణామాలు, కేసు నమోదు సంఘటనలను తీవ్రంగా ఖండించారు. అలాగే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆదివాసీ నాయకులుకుంజా ధర్మా మాట్లాడుతూఈ నెల 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న మా బీజేపీ నాయకుని మీద అవినీతి కాంగ్రెస్ నాయకుల అండతో, పోలీసులు కనీస విచారణ జరపకుండా, అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కావునా జరిగిన సంఘటనపై పోలీసులు మరియుఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్ పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు ఎక్స్-గ్రేషియా చెల్లించాలని, నాసిరకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్, శ్రీనివాస్

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 4 (నిజం చెబుతాం) దిలావర్పూర్, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో,జనావాస ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని ఏఎస్పి రాజేష్ మీనా అన్నారు. శుక్రవారం దిలావర్పూర్ మండలం కాల్వ తాండ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తనిఖీ నిర్వహించి 88 ద్విచక్ర వాహనాలు,3 నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేసి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సైబర్ మోసాల బారిన పడకుండా సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ గ్రామీణ సీఐ, సారంగాపూర్, నర్సాపూర్ జి



ఎస్సై లతో పాటు దిలావర్పూర్ ఎస్సై సందీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# వంద పడకల హాస్పటల్ సిబ్బందితో సమీక్ష సమావేశం

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు వంద పడకల హాస్పిటల్ లో హాస్పిటల్స్ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణుగూరు 100 పడకల హాస్పిటల్ కి అనేక గ్రామాల నుండి వైద్యం కొరకు వస్తుంటారని వారందరినీ కూడా సొంత కుటుంబ సభ్యులుగా ఆదరించి మెరుగైన వైద్యాన్ని అందించాలని హాస్పటల్లో సిబ్బంది కొరత ఉంది అని నా దృష్టికి రాగా ముఖ్యమంత్రి మరియు హెల్త్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఒప్పించి మణుగూరు 100 పడకల హాస్పిటల్ కి నూతన డాక్టర్లను సర్జన్లను నియమించడం జరిగిందని హాస్పిటల్ కి సంబంధించి సిబ్బందికి సంబంధించి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. విద్యార్థి దశలో విద్యార్థి సంఘాల నాయకుడిగా పనిచేసినప్పుడే మణుగూరు కి ఏమైతే కావాలనుకున్నానో అవి అన్ని సమకూర్చుతున్నామని తెలియజేశారు. హాస్పటల్లో కాన్పులు వీలైనంత వరకు నార్మల్ కాన్పులు అయ్యేవిధంగా డాక్టర్స్ కృషి చేయాలని తెలియజేశారు. వేసవికాలంలో ప్రజలకు వడదెబ్బ ప్రమాదాలకు గురి కాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలని డాక్టర్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ప్రజలు ఎవ్వరు కూడా ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందిస్తామని తెలియజేసిన పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు 100 పడకల హాస్పటల్ సిబ్బంది, మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి,మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య,టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్ కిడ్నాప్ చేదించిన నిర్మల్ పోలీసులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 4 (నిజం చెపుతాం)నిర్మల్, ఏప్రిల్ కిడ్నాప్ కు గురైన బాధితుడిని ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే పోలీసులు కాపాడిన ఘటన నిర్మల్ లో శుక్రవారం జరిగింది. ఎ.ఎస్.పి రాజేష్ మీనా పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టణంలోని సాగర్ కాలనీకి చెందిన రవీందర్ (36) వీసా ఇప్పిస్తానని 40000 తీసుకున్నందుకు నిజామాబాద్ కు చెందిన ఐదుగురు రవీందర్ ను కిడ్నాప్ చేయగా బాధితుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, కిడ్నాప్ అయిన వ్యక్తిని కాపాడి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.




# శ్రీరామ నవమి ఏర్పాట్లు, కరకట్ట పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

భద్రాచలం ఏప్రిల్ 4 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కూనవరం రోడ్డు కరకట్ట పనులు మరియు శ్రీరామ నవమి పనులను పరిశీలించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో రెవ్యూ మీటింగ్ పాల్గొని 6వ తారీకు జరిగే శ్రీరామనవమి మరియు 7వ తారీకు జరిగే శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,మరియు,ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మరియు రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పొదెం వీరయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటీడీఏ పీవో రాహుల్, రామాలయం టెంపుల్ ఈవో యల్. రమాదేవి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయిలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఏప్రిల్ 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు మండలం గుట్టమల్లారం యందు ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో ప్రతిభ చూపి బహుమతులు గెలుపొందారు 6 తరగతి చెందిన కె.హర్షిత్ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ గెలుపొందాడు ఏ టి ఎస్ ఓ లో 22 మంది విద్యార్థులు ఈ టి ఎస్ ఓ 39 మంది విద్యార్థ లు జిటిఎస్ఓ 19 మంది విద్యార్థులు ఎంటీఎస్ఓ 59 మంది విద్యార్థులు ఎస్ టి ఎస్ ఓ 24 మంది విద్యార్థులు 35 మంది విద్యార్థులు ఇవిఎస్ఓ 14 మంది విద్యార్థులు మొత్తం 212 మంది విద్యార్థులు గెలుపొందారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ యుగంధర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే కాకుండా నేషనల్ లెవెల్ పరీక్షల్లో సత్తా చూపటం ఒక శ్రీ చైతన్య విద్యార్థుల వల్లే అవుతుందని తమ విద్యార్థులు నేషనల్ లెవెల్ పరీక్షల్లో పాల్గొని విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారని పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు విద్యార్థుల యొక్క విజయానికి మా యొక్క ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని ఉపాధ్యాయులను కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య అకాడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ మరియు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నర్సింగ్ రావు పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం (నిజం న్యూస్ ) ఏప్రిల్ 4కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగరావు పల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వల్లనే సన్న బియ్యం పథకం ప్రారంభం మరియు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ గైని జగన్ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వల్లనే రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు జరిగింది గత పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం గరీబ్ వాళ్లకు సన్న బియ్యం పంపిణీ చేసిందని గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా సన్నబియ్యాన్ని తీసుకుంటున్నారు మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి గారు రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆర్ల అభిషేక్ కమ్మరి హనుమాన్లు వాటర్ మెయిన్ బాగయ్య సుబ్బరి సీనియర్ మేటి రాజు నిజం రిపోర్టర్ మల్లయ్య గైని సునీల్ కోమటి సంతోష్ కుమార్ మత మాల లక్ష్మణ్ గైని లక్ష్మణ్ సుబ్బరి నారాయణ గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు సాయవ్వ సాకలి సాయవ్వ గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# మాల మహానాడు ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం..

సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏఎంసీ కాలనీలో మల మహానాడుముఖ్యకార్యకర్తలసమావేశంనిర్వహించటం జరిగిందిఈ సమావేశానికి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల14న ప్రపంచ మేధావి, నవభారత నిర్మాత,భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి భద్రాచలంలోని పుర ప్రముఖులు,మేధావులు ,అంబేద్కర్ వ ద ్ ం ల ం , అ ం బ ే ద ్ క ర ్ అ బి, వ ా న ం ల ం , ఉద్యోగస్తులు,యువకులువిద్యార్థులు ,మహిళలు,మాల మహానాడు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపనిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు రామకృష్ణ, కుసిని మంజువాణి, సుబ్బలక్ష్మి,సుజాత, జ్యోతి, ఆదిలక్ష్మి, సత్యవతి, సుహాసిని, హంస వేణి, అనిత,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# వావ్ కిడ్స్ అండ్ ఇంటెల్లిటాట్స్ ప్లే స్కూల్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 4 (నిజం చెపుతాం) మల్లాపూర్ న్యూ భవానినగర్ మదర్ తెరిసా హైస్కూల్ దగ్గర నూతనంగా స్థాపించిన వావ్ కిడ్స్ అండ్ ఇంటెల్లిటాట్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. స్కూల్ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రిన్సిపల్ ప్రియాంక రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసారు.

